# VISAKHAPATNAM APARTMENT

# RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)

# & NIVAS

## News Bulletin – 3

**విశాఖపట్నం** **తేది : 24.07.2021**

## ఆస్తి పన్ను ముసాయిదా నోటిఫికేషన్ ను తిరస్కరించిన ప్రజలు

ఆస్తి పన్ను ముసాయిదా నోటిఫికేషన్ రద్దు చెయ్యాలని కోరుతూ జీవీఎంసీ కి అభ్యంతరాలు ' వార్వా నివాస్' సంఘాల తరపున అభినందనలు తెలుపుతున్నాము.

ఆస్తి పన్ను విధించే పద్దతి మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ లో చేసిన చట్టం ఆధారంగా పన్ను శాతాలను ప్రతిపాదిస్తూ జీవీఎంసీ కమీషనర్ జూన్ 03 వ తేదీన నోటిఫికేషన్ జారీ చెయ్యడం, అభ్యంతరాలను సమర్పించడానికి జులై 04 వరకు అవకాశం ఇచ్చిన సంగతి అందరికి తెలిసిందే.

ఆస్తి పన్ను ప్రతి ఏడాదీ చెల్లించేది. కాబట్టి, ప్రతి ఏడాదీ పొందే ఆదాయం బట్టి ఆస్తి పన్ను నిర్ణయించడం జరగాలి. ఇంటిని అమ్ముకునే టప్పడే ఆస్తి విలువ ఆదాయం గా చేతికి అందుతుంది. అద్దె మాత్రమే ప్రతి ఏడూ/ప్రతి నెలా అందుతుంది. కాబట్టి, అద్దె ఆధారంగా పన్ను విధించడమే సమంజసం.

మార్కెట్ విలువ లో నివాస గృహాలకు 0.15% , ఇతర గృహాలపై 0.30%, ఖాళీ స్థలాలపై 0.50% ఆస్తి పన్ను విధిస్తామని ప్రకటించారు. దీని వల్ల కొత్త పన్ను పాత పన్నుకి 3 నుండి 6 రెట్లు పెరిగే ప్రమాదముంది. ఇంత పెద్ద భారం సామాన్య ప్రజలు తట్టు కోలేరు. కమర్షియల్ షాప్స్ కి కూడా పెద్ద భారమే పడుతుంది. చిన్న చిన్న వ్యాపారులు దీన్ని తట్టు కోలేరు. పైసా రాబడి లేని ఖాళీ స్థలాలపై 0.50% పన్ను మరీ దారుణం. పాత పద్ధతిలో నివాస ప్రాంతాన్ని బట్టి, బిల్డింగ్ స్ట్రక్చర్ బట్టి, బిల్డింగ్ వయస్సు ని బట్టి కొన్ని రాయితీలు ఇస్తున్నారు. కొత్త పద్ధతిలో అవేవీ లేవు.

కరోనా కష్టాలతో ప్రజలకు ఉపాధి కోల్పోయి, ఆదాయాలు కోల్పోయి, బతకడమే దుర్భర మయిపోయింది. కేంద్ర ప్రభుత్వ అసమర్ధతతో రెండో దశ అసంఖ్యాక ప్రాణాలు బలితీసుకుంది. మూడో దశ ఇంకెన్ని బాధలకు గురి చేస్తుందోననే భయంతో ప్రజలు వణకి పోతున్న పరిస్థితుల్లో ప్రజలకు బాసటగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి 198 జివో తెచ్చి, మార్కెట్ విలువ పై ఆస్తి పన్ను వేసే విధానం అమలు చేసి, ఆస్తి పన్ను భారీగా పెంచింది.

Fiscal Responsibility and Business Management (FRBM) ప్రకారం రాష్ట్ర జీడీపీ లో 3% వరకు ప్రతి రాష్ట్రానికి అప్పు తెచ్చుకోవడానికి అవకాశముంది. అంతకు మించి అప్పు కావాలంటే కొన్ని సంస్కరణలను అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం షరతులు విధించింది. ఆ సంస్కరణల్లో భాగమే పట్టణ సంస్కరణలు.

సంస్కరణ అంటే ప్రజలకు మేలు చేసే విధంగా మార్పు. కానీ, నయా సరళీకరణ యుగంలో 'ప్రజలకు వాత పెట్టేదే సంస్కరణ' అని అర్థం మార్చేశారు.

అద్దె విలువ ఆధారిత ఆస్తి పన్నుని ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను గా మార్చి ప్రజల వీపు విమానం మోత మోసేలా ఆస్తి పన్ను పెంచాలనేది కేంద్ర ప్రభుత్వ ఆదేశం. ఆస్తి పన్ను పద్దతి మార్పు మరియు పౌర సేవలపై యూజర్ చార్జీలు పట్టణ సంస్కరణల్లో ప్రధానాంశాలు. అయితే, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. కానీ, అందరి కంటే ముందుగా మన రాష్ట్రం లో అమలు చేస్తున్నారు. మనపై పన్నులను, యూజర్ చార్జీలను భారీగా పెంచుతున్నారు.

అద్దె ఆధారిత ఇంటి పన్ను కంటే ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్నులు చాల భారమని, ప్రతి ఏటాఆస్తి విలువ పెంచినప్పడల్లా ఇంటి పన్నులు పెరుగుతాయని, పెనాల్టీ లు అత్యధికంగా పెరుగుతాయని, పాత పన్నుపై 15% పెంపు అనేది కేవలం ఎర మాత్రమేనని ప్రజలు గ్రహించారు.

అందుకే, ఆస్తి పన్ను విషయంలో కొత్త పద్ధతి వద్దు. పాత పద్ధతే ముద్దు అని నగర ప్రజలు భావిస్తున్నారు. నగరంలోని అపార్ట్మెంట్ లు మరియు కాలనీల్లో ని ప్రజలు ఆస్తి పన్ను పెంపు పై అనేక భయాందోళనలను 'వార్డ్ నివాస్' సంఘాల వద్ద వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ పద్ధతి మార్పును వ్యతిరేకిస్తున్నారు. దానికి మద్దతు పలికే వారు ఒక్కరూ లేరు.

పన్ను పద్ధతి మార్పు, అప్రజాస్వామిక విధానం, భారీగా పన్ను వడ్డింపులను వ్యతిరేకిస్తూ ప్రజలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు.

కోవిడ్ రెండో దశ ఉధృతంగా పెరిగి ప్రజల జీవితాలను కకావికలం చేసి, ప్రాణాలు బలి గొంటున్న వేళ, మరో పక్క రాష్ట ప్రభుత్వం విధించిన కర్ఫ్యూ అమలు జరుగుతున్న వేళ జూన్ 3వ తేదీన ఈ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చెయ్యడం అమానుషం. కోవిడ్ భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు తమ అభ్యంతరాలను సమర్పించడానికి ప్రయత్నం చేశారు. కానీ, సచివాలయాలలో అభ్యంతరాలను తీసుకోలేదు, GVMC మెయిన్ ఆఫీసు లోనూ, జోనల్ ఆఫీసుల్లోనూ టపాల్స్ సెక్షన్ లో తీసుకోలేదు, సమర్పించిన అభ్యంతరాల కి అక్నాలడ్జ్మెంట్ గాని రశీదు గాని ఇవ్వలేదు. ఆన్లైన్ లో పెట్టు కుందామంటే mail id ని నోటిఫికేషన్ లో ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అభ్యంతరాలను పెట్టాలా ? వద్దా ? అనే సందేహంలో ప్రజలు చిక్కు కున్నారు.

వీటన్నింటినీ అధిగమించి కొంత మంది అభ్యంతరాలు తెలిపారు. 9297 మంది నుండి అభ్యంతరాలు తమకు అందినట్లు GVMC ప్రకటించింది. కొన్ని అభ్యంతర పత్రాలలో లిస్టు లున్నాయి, కొన్ని అపార్ట్మెంట్ అసోసియేషన్లు

కాలనీ ల సంఘాలు తమ సభ్యులందరి తరపున వారి లెటర్ హెడ్ పైన అభ్యంతరాలు తెలిపాయి. వీటిని ఒక్కొక్క పత్రం గానే పరిగణిస్తారు. ఈ సభ్యులందరినీ లెక్కిస్తే చాల అధిక సంఖ్యలో అభ్యంతరాలు తెలిపినట్లు అర్ధమవుతుంది. పరిస్థితులు సాధారణంగా ఉంటే ఇంకా ఎక్కువ మంది అభ్యంతరాలను సమర్పించేవారు. ఆస్తి పన్ను పద్ధతి మార్పు, భారీ పెంపుదల ను తిరస్కరించాలని Change.org లో వేసిన రెండు పిటిషన్ల పై 6000 మంది పైగా సంతకాలు చేశారు. వీటిని బట్టి ప్రజల్లో దీనిపై ఉన్న వ్యతిరేకత అర్ధం చేసుకోవచ్చు. ప్రజా వ్యతిరేక ఆస్తి పన్ను ముసాయిదా నోటిఫికేషన్ ను తిరస్కరించిన విశాఖ ప్రజానీకానికి అభినందనలు!

## వార్వా, నివాస్ సంఘాలు జీవీఎంసీ కమీషనర్ కు సమర్పించిన అభ్యంతర పత్రం

**The Commissioner,** Visakhapatnam

**GVMC** Date : 29.06.2021

**Visakhapatnam.**

Madam,

Sub: **Objections to the draft notification dated 03.06.2021 on property tax.**

Please, refer to your draft notification released on 03.06.2021 and published in news papers on 04.06.2021. The contents of your draft notification are broadly as follows.

1. GOMS 198 dated 24.11.2020 was issued in accordance with the Municipal Corporations act 1955, and as per ‘Rules relating to levying Property tax - 2020’ of the GOMS 198, it was directed to levy property tax based on the capital value of the land and building in the property.
2. This system is to be implemented from 01.04.2021.
3. It is therefore proposed in the resolution 1976/2021 dated 31.01.2021 of the Corporation in accordance with the Sections 197, 197a, 198 and 199 that a property tax of 0.15% would be levied on the residential buildings, 0.30% on the non-residential buildings and 0.50% on the vacant lands. Break-up of the tax is given.
4. A Library cess of 8% of the property tax on is to be levied as per sec 20(1) of AP Libraries Act 1960.
5. Objections/suggestions/advices, if any, should be submitted in writing to the Office of the GVMC within 30 days ie., before 04.07.2021.

Referring to the said draft notification, we, Visakhapatnam Apartment Residents’ Welfare Association submit the following objections.

1. The property tax is hitherto levied on the basis of the annual rental value of the buildings as per the Municipal Corporations Act 1955. At the time of enacting the amendments for changing the system of levying property tax from annual rental system to capital value system, neither public opinion was sought nor that of the stake holders. It is therefore an undemocratic amendment and hence we reject it.

2. The said draft notification reveals that the Resolution 1976/2021 dated 31.01.2021 contained the percentages of property taxes for various types of properties. The contents of the resolution have a serious impact on the entire population of the city. But they were not publicized and kept secret for over 4 months till the date of draft notification during which time elections to the GVMC Council were held. This lacks transparency and hence objectionable. Since the resolution was not published for more than 4 months, it should be treated as null and void.
3. The property tax for any year should be levied on the revenue income generated during the year. The notional capital values of lands will be notified by the Stamps & Registrations Dept every year. Artificially notified notional capital value cannot generate any tangible income to its owner until it is sold. The benefit or otherwise would be experienced by the property owner only at the time of sale. Thus there is no relation between capital value of property and property tax. It is therefore fictitious to levy property tax on the basis of artificially changed notional capital values of buildings or lands. Hence it is highly objectionable. As such, we reject property tax on capital value of property and hence reject any percentage on the capital value of properties including 0.15% on the residential buildings, 0.30% on the non residential buildings and 0.50% on the vacant lands as proposed in the said resolution 1976/2021 dated 31.01.2021.
4. Capital values of properties would be increased every year by the Stamps & Registrations Dept. Levying property tax on the basis of capital values will lead to heavy taxation. This is not at all tenable and bearable by the people and hence we reject the new system of taxation.
5. The elected GVMC Council with 98 Corporators and Mayor took charge on 18.03.2021 and the first meeting of the Council was held on 09.04.2021 and 23.06.2021. But the issue of property tax was not placed in the agenda. Without having any discussion in the elected Council, notification based on a resolution passed under the regime of Special Officer is arbitrary and invalid. This is also against Rule No.6 of the Levy and Assessment of Property tax Rules, 2020 and hence unconstitutional.
6. Moreover, giving notification for tax hike on 03.06.2021 to be effective from a back date of 1st April 2021 do not conform to the law. Very many citizens of the city responded to the call of GVMC and paid property tax either in full or part. Since they are not defaulters, additional tax can't be demanded from them. Leaving one section of people and demanding other section to pay additional tax is discrimination.
7. GOMS No.198 states that property tax cannot be enhanced more than 15% of the existing tax and the tax for a house with less than 375 sft should not be more than Rs.50/-. But, these points did not find a place in your notification. Hence, the notification does not conform to the law.
8. As per clause 6 of G.O, the Council should consult the Property Tax Board before publication of the draft notification. The property tax board was not at all formed till date. The process adopted and methodology followed are totally against the provisions of the Act. Hence the notification is not valid
9. The GOMS No. 198 states that the property tax for an existing building will not be more than 15% over above the existing tax. Property tax for new building owners will be levied in the new system. This clause leads to discrimination between the existing building owners and those who are going to build new buildings. Therefore the GOMS No. 198 itself is invalid. So, draft notification issued on the basis of the invalid GOMS No. 198 is null and void.
10. As per the G.O. the GVMC shall increase property tax every year by 15% till the

taxes reach the capital value. Apart from this, market values of lands and buildings will be increased by the govt annually for their own reasons. Automatic revision of property tax when the market values are revised is very detrimental to property owners. With this rule the taxes will be increased a minimum of 15% every year. We do not agree with this quantum of hike annually.

11. Levying 0.50% of capital market value as property tax on vacant lands is too high. By imposing 0.50% tax, the Government is deterring the people from buying properties and own houses which is against human rights. Since a vacant land does not yield any income to its owner, it is unjust to collect property tax every year on vacant lands. Levying higher rate of property tax on a vacant land which yield no income to its owner doesn't stand to reason and hence meaningless. Hence, I request you to abolish property tax on vacant lands.
12. All sections of people suffered huge losses in terms of precious lives, health, jobs, monetary aspects what not everything due to Corona pandemic, lockdown and curfew. Realising the impact of the pandemic, many states are giving concessions to the people on property tax. But, the most pitiable thing is that the draft notification was released in the midst of the Corona second wave imposing huge burdens on the people. You should have waited till the end of the pandemic atleast.
13. Library cess of 8% on property tax is being collected from the tax payers in the city. But, we observe that the cess was not remitted to the Libraries department. It is also a fact that the district library building beside Prahlada Kalyana Mandapam near Jagadamba Centre was dismantled about 6 years back and no new building is constructed there till date. We request you to make the payment immediately to the Libraries dept and construct a suitable library building at that place. Since good amount of library cess is being collected from the tax payers, we make an appeal to you to open new libraries in various locations in the city for the benefit of students and people.
14. Levying huge penalties is uncalled for since the taxpayers are not your enemies. Since the taxation is very abnormally high, taxpayers will surely be subjected to financial difficulties to pay taxes. Instead of thinking of penalising the people, you should have reduced the tax burden and encourage people to pay taxes in time. It is a known fact that majority of buildings in the city have deviations from approved plans and many are without plans for very many reasons. Levying penalties on all such buildings leads to chaos, against natural justice and will also encourage corrupt practices. Levying penalties should be dropped.
15. Huge structures have come up in the city in blatant violation of building rules. We don't see any efforts from the GVMC to demolish such huge structures and impose penalties on such builders. Private companies such as Gangavaram Port, Hinduja Power Company are declared to be in the notified areas and property tax exemptions are sanctioned to them. Thus additional and unbearable burdens are laid on the disciplined taxpayers and influential statutory violators are left scot free.

In view of the above reasons, we, Visakhapatnam Apartment Residents' Welfare Association, reject the draft notification. We request you to cancel the draft notification and put the issue for a debate in the GVMC Council and continue the existing system of property tax in the interest of the people of the city.

Imposition of user charges of Rs.120/- per month for garbage collection is very high and imposition of user charges on civic amenities is nothing but commercialization and hence we oppose such user charges. We request you not to levy user charges on the civic services.

# ఆస్తి పన్ను మార్పు, చెత్తపై యూజర్ చార్జీలపై వార్వా నివాస్ కృషి

ఆస్తి పన్ను నోటిఫికేషన్ జూన్ 3 వ తేదీన జారీ చెయ్యడానికి ముందుగానే వార్వా నివాస్ ఈ సమస్యపై పోరాటాన్ని ప్రారంభించాయి. మార్చ్ 29 న కొత్తగా ఎన్నికయిన మేయర్ గారిని కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. తొందరగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అత్యంత ప్రమాదకరమైన ఆస్తి పన్ను పద్ధతి మార్పుని తిరస్కరించాలని కోరారు. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ ఫ్లోర్ లీడర్ అయిన శ్రీ పీలా శ్రీనివాస్ రావు గారికి కూడా ఇదే డిమాండ్ తో వినతి పత్రం అందించారు.

నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వార్వా, నివాస్ లు దాన్ని వ్యతిరేకిస్తూ ప్రకటన చేశారు.

ఒక పక్క కరోనా రెండవ దశ తీవ్రంగా ఉన్నప్పటికీ, పట్టణ ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న దాడిని వివరిస్తూ సిటీ వ్యాప్తంగా సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కరోనా మరియు ఇతర కారణాల చేత జీవీఎంసీ ఆఫీస్ కు రాలేని వారు ఆన్లైన్ లో తమ అభ్యంతరాలను పంపించడానికి జీవీఎంసీ కమీషనర్ మెయిల్ చిరునామా ను నోటిఫికేషన్ లో ఇవ్వలేదు. 78 వ వార్డు కార్పొరేటర్ బి గంగారావు గారి సహాయం తో ఆ చిరునామాను సంపాదించి ప్రజలకు తెలియజేశాము.

ప్రజలను చైతన్యపరచడానికి వ్యవధి తక్కువగా ఉన్నందున జూన్ 27 న ఆన్లైన్ వెబినార్ నిర్వహించారు. పీపుల్ ఫర్ ఇండియా ఫోరమ్ చొరవతో జులై 02 వ తేదీన రెండవ వెబినార్ కూడా నిర్వహించారు. ఈ వెబినార్లకు ప్రముఖ వ్యక్తులను, సిటీ నలు మూలలా అపార్ట్మెంట్స్, కాలనీ లలో పని చేస్తున్న నాయకులను, కార్మిక సంఘాల నాయకులను, APFERWAS నాయకులను, IT పారిశ్రామిక వేత్తలను, వ్యాపార సంఘాలను, లాయర్ల సంఘాలను ఆహ్వానించారు. ప్రజలు మహమ్మారి రెండవ దశ వలన అనేక బాధలకు గురవుతున్నారని దేశంలో చాల ప్రభుత్వాలు పన్నులను కొంత కాలం నిలిపి వెయ్యడం గానీ, రాయితీలు ఇవ్వడం గానీ చేస్తున్నాయి. అదే సమయంలో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ఆస్తి పన్ను పద్ధతి మార్చి విపరీతంగా భారాలు మోపడం అన్యాయమని, ఇది రాజ్యాంగ విరుద్ధం మరియు అసంబద్ధమని వార్వా నివాస్ సంయుక్తంగా నిర్వహించిన వెబినార్ లో వక్తలు అన్నారు. VARWA NIVAS ఆహ్వానాన్ని మన్నించి వెబినార్ లో పాల్గొన్న వారికి, వెబినర్లను వీక్షించిన వారికి మరియు సాంకేతిక సహకారం అందించిన మిత్రులకు, అలాగే ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి మరియు సహకరించిన వారికి ధన్యవాదాలు.

**EAS Sarma, Former Energy Secretary, Govt of India & Convenor, Forum for Better Visakha :**

03-06-2021 తేదీన GVMC కమీషనర్ ఆస్థి విలువ ఆధారంగా ఇంటిపన్నును విధిస్తూ చేసిన ప్రకటన (నోటిఫికేషన్) అత్యంత దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్ లో జారీ చేసిన 196, 197, 198 జీవో లకు అనుగుణంగా ఆస్థి విలువ ఆధారంగా పన్నులు విధించడం ఖచ్చితంగా రాజ్యాంగ విరుద్ధమయిన చర్యే. రాజ్యాంగం మీద ఎటువంటి గౌరవం లేకుండా ఒక్క ఫత్వా జారీ చేసిన విధంగా ఆస్థి పన్ను అద్దె విలువకు బదులుగా ఆస్థి విలువ ఆధారంగా నివాస గృహాలకు ఆస్థి విలువలో 0.15%, అదేవిధంగా నివసేతర సముదాయాలకు ఆస్థి విలువలో 0.30% పన్ను విధించడం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య.

మున్సిపల్ కార్పోరేషన్ లో పన్నులు విధించడం, పన్నుల పద్ధతి మారడం అనేది ప్రజల ద్వారా ఎన్నుకోబడిన పాలకవర్గం కౌన్సిల్ లో ప్రతిపాదించగా ఆ ప్రతిపాదనను కౌన్సిల్ లోని ప్రజాప్రతినిధులు ప్రజాభిష్టమునకు అనుగుణంగా ఆమోదించిన తరువాత ఒక ప్రకటన ద్వారా తెలియపరచడం చేయాలి. మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గాలు సుమారు 7 సంవత్సరాల సుదీర్ఘ కాలం తరువాత ఏర్పాటు అయ్యాయి. ప్రభుత్వం వాటి పనిని వాటిని చేయనివ్వాలి.

ఆస్థి విలువ ఆధారంగా పన్ను విధించే పద్ధతి లో స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్శాఖ ఆస్తి విలువను మధింపు చేసే ప్రతిసారీ ప్రజలపై పన్నుల భారం పెరుగుతుంది. దేశం మొత్తం గత 17 నెలలుగా కరోనా మహమ్మారి విలయతాండవానికి గురయిన ఈ సందర్భంలో పన్నులు పెంచడం దుర్మార్గం.

ప్రజల చేత ఎన్నుకోబడిన పాలక వర్గం ఉండగా వారికీ సంబంధం లేకుండా ఒక్క ప్రకటన ద్వారా ప్రభుత్వం పన్నులు విధించే విధానాన్ని మనమందరం వ్యతిరేకించాలి. ప్రభుత్వం మీద తీవ్రమైన ఒత్తిడి చేసి ఈ చర్యని వెనక్కి తీసుకునేలా చేయాలి. ప్రభుత్వ చర్యలను మనం వ్యతిరేకిస్తూ న్యాయస్థానాల్లో పోరాటం చేసి మనం గెలవవచ్చు.

జీవీఎంసీ కౌన్సిల్ లో చర్చించ కుండా జీవీఎంసీ కమీషనర్ చేత ఆస్తి పన్ను పద్ధతి మార్చి, భారీగా పెంచుతూ నోటిఫికేషన్ జరీ చేయించడం రాజ్యాంగ విద్ధం మరియు అప్రజాస్వామికం. ప్రపంచం లోని ఏ దేశం లో నయినా విన్నవించుకొనే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వాలు ఇష్టారానుసారం పన్నులు వెయ్యడం చెల్లదు. పన్నులు పెంచేటప్పుడు ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ముందుగా తనకొచ్చే ఆదాయ వివరాలు, తన ఖర్చుల వివరాలు తెల్పుతూ శ్వేతపత్రం విడుదల చెయ్యాలి,

నగరంలో రెవెన్యూ ఆదాయం పెంచుకోవడానికి క్రమశిక్షణతో పన్ను చెల్లించే వారిపై మరిన్ని భారాలు పెంచడం తగదు. ఎగ్గొట్టే వారి నుండి వసూలు చేసే విధానాలు కఠినతరం చెయ్యాలి. గంగవరం పోర్టు, హిందూజా పవర్ ప్రాజెక్ట్ వంటి కంపెనీలకు ఆస్తి పన్ను రాయితీ లిచ్చారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలను GVMC ఏర్పాటు చేస్తూ, పన్ను రాయితీ లు ఎందుకివ్వాలి ? ఆ భారాలను మనపై ఎందుకు మోపాలి ? తమ బస్సులు, కార్ల పార్కింగ్ కోసం నగర రోడ్లను విచ్చలవిడిగా వాడుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థలు, ఆసుపత్రులు, హోటల్స్ నుండి అధిక పన్నులు వసూలు చెయ్యాలి. సామాన్యులను ఇబ్బందులకు గురి చెయ్యకుండా, ఇలా అనేక మార్గాల్లో GVMC ఆదాయం పెంచుకోవచ్చు.

ఆస్తి పన్ను నోటిఫికేషన్ పై EAS శర్మ గారు జీవీఎంసీ కమీషనర్ కి 3 మెమొరాండంలు రాసి తమ అభ్యంతరాన్ని తెలియ జేశారు.

**శ్రీ A అజ శర్మ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి :**

మన రాష్ట్రం అప్పల్లో మునిగి పోయిందని ఆడిటర్ & కంట్రోలర్ జనరల్ ఇటీవల తెలిపింది. ఆ అప్పల్లో నుండి బయట పడడానికి కేంద్రం పెట్టే షరతులైన పట్టణ సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు వంటివి అమలు చేస్తున్నది. ఇవి ప్రజలకు హానికరమైన షరతులని, వెస్ట్ బెంగాలు, తమిళనాడు వంటి రాష్ట్రాలు వాటిని అమలు చెయ్యడం లేదు. అన్ని వర్గాల ప్రజలను ఐక్య పరచి ఇలాంటి దాడులను తిప్పి కొట్టాలి.,

**APFERWAS అసోసియేట్ అధ్యక్షులు శ్రీ KSN మూర్తి :**

ప్రజలపై ప్రభావం చూపే మార్పులు, నిర్ణయాలు చేసేటప్పుడు జీవీఎంసీ ప్రజల్లో పని చేసే ఇలాంటి సంఘాలతో ముందుగా చర్చించాలి.

**సిఎంబియాసిస్ CEO & IT పార్క్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఓ నరేష్ కుమార్ :**

కరోనా వల్ల ప్రజానీకం ఘోరమైన విలయంలో ఉండగా పన్నుల పెంపుదల చేసి వారిని ఇంకా బాధలకు గురి చెయ్యడం అమానుషం. రాబడి లేని ఖాళీ స్థలాలపై ఇంత భారీగా పన్నులు వెయ్యడం అన్యాయం.

**రవి గోడే , సెక్రటరీ, వైజాగ్ ఛాంబర్ అఫ్ కామర్స్ :** ప్రజలంతా కొత్త విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇవే అంశాలతో చేంజ్.ఆర్గ్ లో పెట్టిన రెండు ఆన్లైన్ పిటిషన్ లకు మద్దతు తెలుపుతూ వేలాది మంది సైన్ చేస్తున్నారు.

**BV రామాంజనేయ రావు, సీనియర్ అడ్వకేట్, అల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు :**

జనవరి 31 వ తేదీన జీవీఎంసీ లో స్పెషల్ ఆఫీసర్ హయాం లో చేసిన తీర్మానం ఆధారంగా జూన్ 3 వ తేదీన కమీషనర్ గారు నోటిఫికేషన్ జారీ చేశారు. జీవీఎంసీ కౌన్సిల్ ని నిర్లక్ష్యం చేసి, ఈ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇది చట్ట విరుద్ధమైన చర్య. ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ ను వెనక్కి తీసుకోనట్లయితే, కోర్ట్ కెళ్ళి అయిన సరే దీన్ని తిప్పి కొడతాము.

**BL నారాయణ, పౌర గ్రంథాలయాల సేవా సమితి, అధ్యక్షులు :**

ప్రజలు కొన్నేళ్లుగా చెల్లిస్తున్న లైబ్రరీ సెస్ దాదాపు 90 కోట్ల రూపాయలు జీవీఎంసీ దగ్గరే వుంది. లైబ్రరీ సంస్థకు జీవీఎంసీ చెల్లించ లేదు. ఈ బకాయిలని జీవీఎంసీ వెంటనే లైబ్రరీ సంస్థకు చెల్లించాలి, ప్రహ్లాద కల్యాణ మండపం పక్కన వున్న లైబ్రరీ స్థలం లో తక్షణమే లైబ్రరీ కోసం భవనాన్ని నిర్మించాలి. అలాగే, సిటీలో శిథిలమై పోయి వున్న ఇతర లైబ్రరీ లకు కూడా నిధులు కేటాయించి అధునాతనం గా తయారు చెయ్యాలి.

**బి గంగా రావు, కార్పొరేటర్, 78 వ వార్డు :**

రాష్ట్ర ప్రభుత్వం కొంత అదనపు ఋణం కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన ప్రమాదకరమైన మరియు ప్రజా వ్యతిరేకమైన షరతులను అమలు చేస్తున్నది. మనం ఎన్నుకున్న కార్పొరేటర్లు, వార్డుల్లో ప్రజలు ఏమి కోరుంటున్నారో ఆ అభిప్రాయాలను జీవీఎంసీ కౌన్సిల్లో చెప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన దానికల్లా తలాడిస్తున్నారు. ఆస్తి పన్ను , చెత్త పై యూజర్ చార్జీల గురించి వార్డుల్లో ప్రచారం చేసి, ప్రజల భాగస్వామ్యం తో కార్పొరేటర్ల పైన వత్తిడి పెంచాలి.

**పి నారాయణ మూర్తి, నివాస్ ప్రధాన కార్యదర్శి :**

'కోవిడ్ కష్టాల్లో ప్రజలకు తెలంగాణా వంటి రాష్ట్రాల లాగా రాయితీ లివ్వాలి. కానీ ఇంటి పన్నులు భారీగా పెంచడం చాలా అన్యాయం. కోవిడ్ కర్ఫ్యూ సమయంలో GVMC ఆఫీసు లో అభ్యంతరాలను సమర్పించాలని ఆదేశాలివ్వడం అన్యాయం.'

'ఆస్తి పన్ను పద్ధతి మార్పుని సిటీలో కాలనీ వాసులు, అపార్ట్మెంట్ వాసులు, IT పరిశ్రమతో సహా అన్ని పరిశ్రమల్లో పని చేసే ఉద్యోగులు, కార్మికులు, పింఛను దారులు, చిన్న మధ్య తరగతి వ్యాపారస్థులు, మేధావులు అందరూ వ్యతిరేకిస్తున్నారు. కనీసం ఒక్క సెక్షన్ ప్రజలు కూడా దీనికి మద్దతు ఇవ్వడం లేదు. మరి, ప్రజాస్వామ్య దేశంలో ఏ ఒక్క సెక్షన్ ప్రజలూ మద్దతు ఇవ్వని పన్ను మార్పులను ప్రభుత్వం ఎలా అమలు చేస్తుంది ? ఇదేనా ప్రజాస్వామ్య పద్ధతి ?

జూన్ 29 వ తేదీన సిటీ లోని అన్ని జోన్ల వద్ద వార్డు, నివాస్ సంఘాలు ధర్నాలు నిర్వహించారు. జులై 01 వ తేదీన సిరిపురం లో వున్న వైజాగ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఆఫీస్ లో వారి అద్భుతమైన సహకారం తో ప్రెస్ మీట్ నిర్వహించాము.

ఇప్పటి వరకు ఇరువయి వేలకు పైగా కరపత్రాలు, అభ్యంతరాల పేపర్లు ప్రజలకు పంపిణీ చేశారు.

ఆస్తి పన్ను మార్పులు, పెంపుదలపై ప్రజలంతా వ్యతిరేకతతో వున్నారు. అభ్యంతరాలు వ్యక్తం చెశారు. అభ్యంతరాలు క్రోడీకరించి జీవీఎంసీ కౌన్సిల్ ముందు పెడతామని జీవీఎంసీ కమీషనర్ గారు తెలిపారు. ప్రజానీకం వ్యక్తం చేసిన అభిప్రాయాలను కౌన్సిల్ లో చర్చించి నిర్ణయం చేస్తామని మేయర్ గారు ప్రకటించారు. అయితే కౌన్సిల్ లో ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం చేస్తారా ? లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం చేస్తారా ? అంటే, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే నిర్ణయం చేస్తారని ఊహించవచ్చు. ఎందుకంటే, చెత్త పై యూజర్ చార్జీల విషయంలో అధికార పార్టీ కార్పొరేటర్లు తమ అధిష్టానం ఆదేశాల మేరకే వ్యవహరించడం, మనపై యూజర్ చార్జీలు వడ్డించడం చూశాము.

కాబట్టి, వార్డు కార్పొరేటర్లపై వార్డు ప్రజల వత్తిడి అవసరం. అందుకే, నగర ప్రజల నుండి సంతకాల సేకరణ చేసి, మేయర్ గారికి ఇవ్వాలి. ఏ వార్డు ప్రజలు ఆ వార్డు కార్పొరేటర్లకు వినతిపత్రాలు సమర్పించాలి. తద్వారా నగర ప్రజాభిష్టాన్ని నెరవేర్చాలి. ఆస్తి పన్ను నోటిఫికేషన్ రద్దు సాధించుకోవాలి.

# Memorandum to be submitted to Corporators

శ్రీ / శ్రీమతి Visakhapatnam

వార్డు Date:

GVMC, Visakhapatnam.

అయ్యా! / అమ్మా!

**విషయం : ఆస్తి పన్ను పద్ధతి మార్పు - పెంపుదల**

జూన్ 3వ తేదీన GVMC కమిషనర్ ఆస్తి పన్ను పై జారీ చేసిన ముసాయిదా నోటిఫికేషన్ అత్యంత భారమైనదని, దానిపై GVMC లో జరిగే చర్చలో తమరు పాల్గొని వ్యతిరేకించాలని, దానిని రద్దు చేయించాలని కోరుతూ ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నాము.

ఇంత వరకు అద్దె విలువ ఆధారంగా ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. ఇక పైన Stamps and Registration డిపార్ట్మెంట్ వారు ఏటేటా నిర్ణయించే ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వసూలు చేస్తారు. అంటే ప్రతి ఏడాదీ ఆస్తి పన్ను పెరుగుతుంది, భారీగా పెరుగుతుంది.

ఆస్తి పన్ను ప్రతి ఏడాదీ చెల్లించేది. కాబట్టి, ప్రతి ఏడాదీ పొందే ఆదాయం బట్టి ఆస్తి పన్ను నిర్ణయించడం జరగాలి. ఇంటిని అమ్ముకునే టప్పుడే ఆస్తి విలువ ఆదాయం గా చేతికి అందుతుంది. అద్దె మాత్రమే ప్రతి ఏడూ అందుతుంది. కాబట్టి, అద్దె ఆధారంగా పన్ను విధించడమే సమంజసం.

మార్కెట్ విలువ లో నివాస గృహాలకు 0.15% , ఇతర గృహాలపై 0.30%, ఖాళీ స్థలాలపై 0.50% ఆస్తి పన్ను విధిస్తామని ప్రకటించారు. దీని వల్ల కొత్త పన్ను పాత పన్నుకి 3 నుండి 6 రెట్లు పెరిగే ప్రమాదముంది. ఇంత పెద్ద భారం సామాన్య ప్రజలు తట్టు కోలేరు. కమర్షియల్ షాప్స్ కి కూడా పెద్ద భారమే పడుతుంది. చిన్న చిన్న వ్యాపారులు దీన్ని తట్టు కోలేరు. పైసా రాబడి లేని ఖాళీ స్థలాలపై 0.50% పన్ను మరీ దారుణం. పాత పద్ధతిలో నివాస ప్రాంతాన్ని బట్టి, బిల్డింగ్ స్ట్రక్చర్ బట్టి, బిల్డింగ్ వయస్సు ని బట్టి కొన్ని రాయితీలు ఇస్తున్నారు. కొత్త పద్ధతిలో అవేవీ లేవు.

అప్పు కావాలంటే పట్టణ సంస్కరణలను అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి షరతులు విధించింది. అర్ధ రహితమైన మార్కెట్ విలువ ఆధారిత ఇంటి పన్ను విధించడం, మ్యునిసిపాలిటీ సాధారణంగా అందించే పౌర సేవలకు యూజర్ ఛార్జీలు వసూలు చెయ్యడం ఈ పట్టణ సంస్కరణల్లో భాగమే. ఈ షరతులకు లొంగి మనపై ఈ విధమైన భారాలు మోపడం అన్యాయం. అందులో భాగమే ఇటీవల చెత్త పై భారీగా వడ్డించిన యూజర్ చార్జీలు.

ఆస్తి పన్ను విషయంలో కొత్త పద్ధతి వద్దు. పాత పద్ధతే ముద్దు అని నగర ప్రజలు భావిస్తున్నారు. ముసాయిదా నోటిఫికేషన్ లో పద్ధతి మార్పు పై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసేసింది. ప్రతిపాదించిన పన్ను శాతాలపై అభ్యంతరాలు ఏమయినా ఉంటే నెల రోజుల్లో గా తెలియ జేయ మన్నారు. ఇది అప్రజాస్వామికం. ఎందుకంటే, ప్రజలపై ప్రభావం చూపే ఆస్తి పన్ను వసూలు చేసే పద్ధతి మార్పు చట్టం చేసినపుడు ప్రజాభిప్రాయం తీసుకోవాలి. కానీ అప్పుడు తీసుకోలేదు. అందుకే ప్రజలు ఇప్పుడు వ్యక్తం చేస్తున్నారు.

నగరంలోని అపార్ట్మెంట్ లు మరియు కాలనీల్లో ని ప్రజలు ఆస్తి పన్ను పెంపు పై అనేక భయాందోళనలను 'వార్డు నివాస్' సంఘాల వద్ద వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ పద్ధతి మార్పును వ్యతిరేకిస్తున్నారు. దానికి మద్దతు పలికే వారు ఒక్కరూ లేరు. మన వార్డు లో కూడా అంతే. పన్ను పద్ధతి మార్పు, అప్రజాస్వామిక విధానం, భారీగా పన్ను వడ్డింపులను వ్యతిరేకిస్తూ ప్రజలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు.

కోవిడ్ రెండో దశ ఉధృతంగా పెరిగి ప్రజల జీవితాలను కకావికలం చేసి, ప్రాణాలు బలి గొంటున్న వేళ, మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం విధించిన కర్ఫ్యూ అమలు జరుగుతున్న వేళ జూన్ 3వ తేదీన ఈ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చెయ్యడం అమానుషం. కోవిడ్ భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు తమ అభ్యంతరాలను సమర్పించడానికి ప్రయత్నం చేశారు. కానీ, సచివాలయాలలో అభ్యంతరాలను తీసుకోలేదు, GVMC మెయిన్ ఆఫీసు లోనూ, జోనల్ ఆఫీసుల్లోనూ టపాల్స్ సెక్షన్ లో తీసుకోలేదు, సమర్పించిన అభ్యంతరాల కి అక్నాలడ్జ్మెంట్ గాని రశీదు గాని ఇవ్వలేదు. ఆన్లైన్ లో పెట్టు కుందామంటే mail id ని నోటిఫికేషన్ లో ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అభ్యంతరాలను పెట్టాలా ? వద్దా ? అనే సందేహంలో ప్రజలు చిక్కు కున్నారు.

వీటన్నింటినీ అధిగమించి కొంత మంది అభ్యంతరాలు తెలిపారు. 9297 మంది నుండి అభ్యంతరాలు తమకు అందినట్లు GVMC ప్రకటించింది. పరిస్థితులు సాధారణంగా ఉంటే చాలా అధిక సంఖ్యలో అభ్యంతరాలను సమర్పించేవారు. ఆస్తి పన్ను పద్ధతి మార్పు, భారీ పెంపుదల ను తిరస్కరించాలని Change.org లో వేసిన రెండు పిటిషన్ల పై 6000 మంది పైగా సంతకాలు చేశారు. వీటిని బట్టి ప్రజల్లో దీనిపై ఉన్న వ్యతిరేకత అర్థం చేసుకోవచ్చు.

నగరంలో రెవెన్యూ ఆదాయం పెంచుకోవడానికి క్రమశిక్షణతో పన్ను చెల్లించే వారిపై మరిన్ని భారాలు పెంచడం తగదు. ఎగ్గొట్టే వారి నుండి వసూలు చేసే విధానాలు కఠినతరం చెయ్యాలి. గంగవరం పోర్టు, హిందూజా పవర్ ప్రాజెక్ట్ వంటి కంపెనీలకు ఆస్తి పన్ను రాయితీ లిచ్చారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలను GVMC ఏర్పాటు చేస్తూ, పన్ను రాయితీ లు ఎందుకివ్వాలి ? ఆ భారాలను మనపై ఎందుకు మోపాలి ? తమ బస్సులు, కార్ల పార్కింగ్ కోసం నగర రోడ్లను విచ్చలవిడిగా వాడుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థలు, ఆసుపత్రులు, హోటల్స్ నుండి అధిక పన్నులు వసూలు చెయ్యాలి. సామాన్యులను ఇబ్బందులకు గురి చెయ్యకుండా, ఇలా అనేక మార్గాల్లో GVMC ఆదాయం పెంచుకోవచ్చు.

ప్రజానీకం తెలిపిన అభ్యంతరాల తో GVMC కౌన్సిల్ లో జరిగే చర్చలో మన వార్డు తరపున తమరు పాల్గొని పన్ను పద్ధతి మార్పును పూర్తిగా వ్యతిరేకించాలని, ముసాయిదా నోటిఫికేషన్ ను రద్దు చేయించాలని కోరుతున్నాము.

కరోనా తో కష్టాల్లో ఉన్న ప్రజలకు తెలంగాణా, గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో రాయితీలు, మినహాయింపులు ఇచ్చారు. మన విశాఖపట్నం ప్రజలు కూడా కష్టాల్లో ఉన్నారన్న విషయం గమనించి, మాకు కూడా రాయితీలు, మినహాయింపులు ఇచ్చే విధంగా GVMC కౌన్సిల్ లో తమ వాణి వినిపించాలని, ఆస్తి పన్ను చెల్లింపుల నుండి మాకు మినహాయింపు ఇప్పించాలని తమకు విజ్ఞప్తి చేస్తున్నాము.

**We request the readers to take initiative and submit the above memorandum to their Ward Corporator appealing to reject the property tax changes and to continue the existing system of taxation.**

**సమయాన్ని పెంచాలని వినతి :**

జులై 02 వెబినార్ లో వచ్చిన సలహా మేరకు అభ్యంతరాలను సమర్పించడానికి సమయాన్ని ఒక నెల రోజుల పాటు పెంచాలని కోరుతూ జులై 03 వ తేదీన జీవీఎంసీ కమీషనర్ కు ఒక లేఖ మెయిల్ చేశారు. ఇటీవల విశాఖపట్నం మెట్రోపోలిటన్ రీజియన్ మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలను తెలుపడానికి సమయాన్ని ఒక నెల రోజుల పాటు పెంచాలని వచ్చిన డిమాండ్ కు VMRDA స్పందించి సమయాన్ని పెంచింది. కానీ, ఆస్తి పన్ను విధాన మార్పు, పన్ను పెంపుదల విషయంలో జీవీఎంసీ సమయాన్ని పెంచ లేదు. ఈ చట్టాలను ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా అమలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం గాభరా పడుతున్నట్లు దీన్ని బట్టి అర్థమవుతుంది. దీనికి తగినట్లుగా స్పందించి మనం ప్రతిఘటించాలి.

## VARWA- NIVAS జులై 23 వ తేదీన సంతకాల ఉద్యమం కోసం విడుదల చేసిన కరపత్రము :

-

# విశాఖ పుర జనులకు విజ్ఞప్తి!

## ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్నులను వ్యతిరేకించండి!
## చెత్త, మురుగు నీటిపై యూజర్ ఛార్జీలు నిరసించండి!

### 'వార్డు- నివాస్' సంతకాల ఉద్యమం లో భాగస్వాములు కండి!

సోదరీ సోదరులారా!

అద్దె ఆధారిత ఇంటి పన్నుల విధానం నుండి ఆస్తి మూలధన విలువ ఆధారిత ఇంటి పన్నుల విధానంలోకి మార్చి, పట్టణ ప్రజల వద్ద నుండి వసూలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని వల్ల ఇంటి పన్నులు 3 నుండి 6 రెట్లు పెరిగి భరించలేని భారమవుతాయి. అలాగే ఇంటి నుండి చెత్త తీసుకెళ్ళడానికి ప్రతి ఇంటి నుండి రూ.120 లు వసూలు చెయ్యాలని నిర్ణయించారు.

ఆస్తి పన్ను వసూలు చేసే విధానం మార్పు చేశామని, ఆస్తి మూలధన విలువలో నివాస గృహాలకు 0.15%, షాపులు మరియు ఇతర కమర్షియల్ గృహాలకు 0.30%, ఖాళీ స్థలాలకు 0.50% ఇంటి పన్నులు వసూలు చేస్తామని GVMC కమిషనర్ జూన్ 03 వ తేదీన నోటిఫికేషన్ జారీ చేశారు. పన్నులు పెంచితే సకాలంలో పన్నులు చెల్లించడం సాధ్యం కాదు. అప్పుడు భారీగా పెనాల్టీ వేస్తారు. ప్లాన్ ఉల్లంఘించినా, ప్లాన్ లేకపోయినా భారీ పెనాల్టీ వేస్తారు. ఇంత పెద్ద భారం సామాన్య ప్రజలు తట్టుకోలేరు. కమర్షియల్ షాప్స్‌కి కూడా పెద్ద భారమే పడుతుంది. చిన్న చిన్న వ్యాపారులు దీన్ని తట్టుకోలేరు. పైసా రాబడి లేని ఖాళీ స్థలాలపై 0.50% పన్ను మరీ దారుణం. పాత పద్ధతిలో నివాస ప్రాంతాన్ని బట్టి, బిల్డింగ్ స్ట్రక్చర్ బట్టి, బిల్డింగ్ వయస్సుని బట్టి కొన్ని రాయితీలు ఇస్తున్నారు. కొత్త పద్ధతిలో అవేవీ లేవు.

ఆస్తి మూలధన విలువ వల్ల ఏటేటా ఇంటి ఆదాయం పెరగదు. ఏటేటా పొందే ఆదాయానికి అద్దె మాత్రమే సరియైన ప్రామాణికం. అందువల్ల పాత పద్ధతే కొనసాగించాలని, మార్పు చెయ్యరాదని ప్రజానీకం కోరుకుంటున్నారు. అలాగే పన్ను శాతాలను కూడా తిరస్కరిస్తున్నారు.

పాత పన్ను పై 15% మాత్రమే పెంచుతామని చెప్పి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. కానీ ఈ విషయాన్ని GVMC కమిషనర్ నోటిఫికేషన్‌లో రాయలేదు. ఈ 15% అమలు చెయ్యవచ్చు లేదా చెయ్యక పోవచ్చు. ప్రతి ఏడాదీ 15% పెంచుతారు. ఒకవేళ అమలు చేసినా తర్వాత ఏదో ఒక సమయంలో ఈ 15% రద్దు

PTO

చెయ్యవచ్చు. ఏడాదికి 15% అమలు చేస్తే 5 ఏళ్ళలో పన్ను రెట్టింపు అవుతుంది. పాత పద్ధతిలో 5 ఏళ్ళ కొకసారి ఎంతో కొంత పెంచేవారు. ఇంత భారీ ఎత్తున కాదు. ఇదీ తేడా. ఇవే విషయాలపై వార్వా, నివాస్ చేసిన ప్రచారానికి ప్రజలు విశేషంగా స్పందించారు. కరోనా, కర్ఫ్యూలను అధిగమించి 9297 అభ్యంతరాలను GVMCకి సమర్పించారు. వీటిలో లిస్టులు, అసోసియేషన్‌లుగా ఇచ్చినవి కూడా ఉన్నాయి. అంతే కాక ఆన్లైన్‌లో 6000 మంది పిటీషన్లు పెట్టారు. కొత్త పన్నుల పద్ధతికి మద్దతు లేఖలు GVMC కోరితే ఒక్క లేఖ కూడా వచ్చి ఉండేది కాదు. కరోనా, కర్ఫ్యూల నేపథ్యంలో ఈ అభ్యంతరాలను, పిటిషన్లను పరిశీలిస్తే వాటి ప్రాధాన్యత అర్ధమవుతుంది. ప్రజల్లో వున్న వ్యతిరేకత అర్ధమవుతుంది.

చెత్త సేకరణకు ఇంటికి రూ. 120/–లు యూజర్ ఛార్జీలు వసూలు చెయ్యాలని చేసిన నిర్ణయం చెత్త నిర్ణయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చెత్త సేకరణ, మురుగునీరు, మంచి నీటి సదుపాయాలు కల్పన, రోడ్ల నిర్వహణ తదితరాలన్నిటికీ ఆస్తి పన్ను చెల్లిస్తున్నాము. GVMC అందించే ప్రతి సదుపాయానికీ ఛార్జీలు వసూలు చేస్తే, ఆస్తి పన్ను దేని కోసం చెల్లించాలి ? కాబట్టి, చెత్త పై ఛార్జీలు అర్ధ రహితం. ఈ అంశాన్ని మన GVMC కౌన్సిల్ ఆమోదించడం దురదృష్టకరం. ఈ నిర్ణయం వారిపై రాష్ట్ర ప్రభుత్వ వత్తిడిని స్పష్టం చేస్తున్నది. చెత్త పై ఛార్జీలను రద్దు చెయ్యాలి.

పెట్రోల్, డీజిల్ ధరలు రోజు రోజుకీ పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నది కేంద్ర ప్రభుత్వం. వీటి ఫలితంగా నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కరోనా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నులో 50 శాతం రాయితీ ప్రకటించింది. అలాగే, ప్రజలకు సహాయపడాల్సింది పోయి పన్నులు పెంచడం, యూజర్ ఛార్జీలు రుద్దడం అమానుషం.

పై కారణాలను దృష్టిలో ఉంచుకొని, ఆస్తి పన్ను కొత్త పద్ధతి వద్దని, పాత పద్ధతే కొనసాగించాలని, చెత్తపై యూజర్ ఛార్జీలు రద్దు చెయ్యాలని నగర మేయర్ గారిని కోరుతూ 'వార్వా – నివాస్ సంతకాల ఉద్యమాన్ని చేపట్టారు. మీరు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాము.

# వార్వా- నివాస్


| | |
|---|---|
| **బి.బి.గణేష్** | **పిట్టా నారాయణమూర్తి** |
| ప్రధాన కార్యదర్శి | ప్రధాన కార్యదర్శి |
| **9440133400** | **9491789269** |

**అడ్రస్:బి 25, జీవన్ సౌధ అపార్ట్‌మెంట్స్, ఎంఎంటీసీ కాలనీ, హెచ్ బి కోలనీ, విశాఖపట్నం-22**

## సంతకాల పత్రము

గౌ. గొలగాని హరి వెంకట కుమారి గారికి,

నగర మేయర్,

జీవీఎంసీ,

విశాఖపట్నం

అమ్మా!

విషయం : 1. ఆస్తి మూలధన విలువ పై ఇంటి పన్ను విధించ రాదు. పాత పద్ధతి లోనే కొనసాగించాలి.

2. చెత్త మరియు ఇతర పౌర సేవలపై యూజర్ చార్జీలు రద్దు చెయ్యాలి.

3. జూన్ 3 వ తేదీన జీవీఎంసీ కమీషనర్ జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చెయ్యాలి.

* ఆస్తి పన్ను విధించే విధానాన్ని ఆస్తి విలువ ఆధారిత విధానం లోనికి మార్చి, మార్కెట్ విలువ లో నివాస గృహాలకు 0.15% , ఇతర గృహాలపై 0.30%, ఖాళీ స్థలాలపై 0.50% ఆస్తి పన్ను విధిస్తామని జీవీఎంసీ కమీషనర్ జూన్ 03 వ తేదీన నోటిఫికేషన్ ద్వారా ప్రకటించారు. దీని వల్ల కొత్త పన్ను పాత పన్నుకి 3 నుండి 6 రెట్లు పెరిగే ప్రమాదముంది. ఇంత పెద్ద భారం సామాన్య ప్రజలు తట్టు కోలేరు. కరోనా కష్టాల్లో మునిగి వున్న ప్రజలకు పన్నుల్ని పెంచడం కాదు, పాత పద్ధతి లోనే కొనసాగించాలి, రాయితీ లు కూడా ఇచ్చి ఆదుకోవాలి.ప్రతి ఏడాదీ చెల్లించే ఇంటి పన్ను, ఆయా సంవత్సరాల్లో దానిపై పొందే ఆదాయాన్ని బట్టి నిర్ణయించాలి. అద్దె ఆధారంగా పన్ను విధించడమే సమంజసం. ప్రతి ఏడాదీ ప్రభుత్వం పెంచే ఆస్తి మార్కెట్ విలువ తో ఇంటి పన్నులను ముడి పెట్ట రాదు.

* చెత్త నిర్మూలన, పారిశుధ్యం, మురికి కాలువలను శుభ్రం చెయ్యడం, మంచి నీటి సరఫరా తదితర పౌర సేవలు జీవీఎంసీ బాధ్యతలు. వీటి కోసం భారీగా యూజర్ చార్జీలు వసూలు చెయ్యరాదు.

* మా ఓట్లతో ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికయిన కార్పొరేటర్లకు, తమకు వున్న హక్కులు, అధికారాలను నిర్లక్ష్యం చేస్తూ జూన్ 3 వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు చెయ్యాలని తమకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇట్లు

| S. No. | Name | Apartment / Area | Phone Number | Signature |
|---|---|---|---|---|

# చెత్తపై యూజర్ చార్జీల నోటిఫికేషన్

ఈనాడు
epaper.eenadu.net

నెల నుండి తీసుకోవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| 1680 | 1532 | 230 | 590 | 4032 |

# మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ

## పత్రికా ప్రకటన

కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్ ఆర్.ఓ.సి. నెం. 12057/13/2021/L, తేది. 09-06-2021న వచ్చిన సమాచారము ప్రకారం ప్రతి సంవత్సరం మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ ప్రకారం మున్సిపల్ మరియు నగరపాలక సంస్థల యందు ఘన వ్యర్థాలను ఎప్పటికప్పుడు గృహము (House Hold) మరియు వివిధ వాణిజ్య సముదాయాలు నుండి మున్సిపల్ సిబ్బంది మరియు వాహనాలతో సేకరించి డంపింగ్ యార్డునకు తరలించుటకుగాను అధిక వ్యయము అవుతున్నందున ప్రతి గృహము మరియు వివిధ వాణిజ్య సముదాయాలు నుండి వినియోగ రుసుమును వసూలు కొరకు ఇచ్చిన ప్రతిపాదనలు ప్రకారం రోజుకి ఒక గృహము నుండి కనీసం రూ. 1/- నుండి రూ. 5/- వరకు వినియోగ రుసుమును వసూలు కొరకు ప్రతిపాదనలు తెలిపియున్నారు.

పై తెలిపిన ప్రతిపాదనలు ప్రకారం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ - 2016 అనుసరించి ప్రతి గృహము (House Hold) మరియు వివిధ వాణిజ్య సముదాయాల నుండి ఘనవ్యర్థాలను జి.వి.యం.సి. సిబ్బందితో ఎప్పటికప్పుడు సేకరించి వాటిని వాహనముల ద్వారా డంపింగ్ యార్డునకు తరలించుటకు అయ్యే అధిక ఖర్చును దృష్టిలో ఉంచుకొని మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నూతన వినియోగ రుసుమును (యూజర్ ఛార్జీలు) అనగా రోజుకి ఒక గృహము నుండి రూ. 4/- (నెలకు రూ. 120/- చొప్పున) వినియోగ రుసుమును వసూలు కొరకు ప్రతిపాదించగా కార్పొరేషన్ వారు ఆమోదించియున్నారు. మరియు వివిధ వాణిజ్య సముదాయాల నుండి నెలకు ఈక్రింది విధముగా నిర్ణయించడమైనది.

| వాణిజ్య సంస్థలు & దుకాణాలు | |
|---|---|
| 1. పెద్ద రెస్టారెంట్లు & హోటళ్ళు - 1000 అడుగుల కంటే ఎక్కువ | 1500/- |
| 2. మధ్యస్థ రెస్టారెంట్లు & హోటళ్ళు - 501 చదరపు అడుగుల నుండి 1000 చదరపు అడుగులు | 1000/- |
| 3. చిన్న రెస్టారెంట్లు & హోటళ్ళు - 500 Sft. వరకు | 500/- |
| 4. బార్ & రెస్టారెంట్లు | 3,000/- |
| 5. ఫాస్ట్ ఫుడ్ మరియు ఇతర రోడ్ సైడ్ తినుబండారాలు / జ్యూస్ షాపులు మొదలైనవి | 300/- |
| 6. బేకరీలు మరియు స్వీట్స్ షాపులు | 350/- |
| 7. లాడ్జింగ్ - 5 స్టార్ & 7 స్టార్ హోటళ్ళు | 15,000/- |
| 8. లాడ్జింగ్ - 3 స్టార్ హోటళ్ళు | 10,000/- |
| 9. లాడ్జింగ్‌లు - > 50 గదులు | 5,000/- |
| 10. లాడ్జింగ్‌లు - > 20-50 గదులు | 3,000/- |
| 11. లాడ్జింగ్‌లు - < 20 గదులు | 750/- |
| 12. అన్నిరకాల టోకు వ్యాపారులకు | 200/- |
| 13. అన్నిరకాల రిటైల్ వ్యాపారాల కోసం | 150/- |
| 14. అన్నిరకాల హోల్‌సేల్ కూరగాయులు మరియు పండ్ల వ్యాపారులకు | 200/- |
| 15. చికెన్ & మటన్ షాపులు (మార్కెట్ వెలుపల నిర్వహించబడతాయి) | 700/- |
| 16. మత్స్య సంపద (మార్కెట్ లోపల మరియు వెలుపల నిర్వహించబడుతుంది) | 200/- |
| 17. ప్రైవేట్ కమర్షియల్ కాంప్లెక్స్ - < చిన్న 10 షాపులు | 1000/- |
| 18. ప్రైవేట్ కమర్షియల్ కాంప్లెక్స్ - మీడియం > 11 & < 25 | 2500/- |
| 19. ప్రైవేట్ కమర్షియల్ కాంప్లెక్స్ / షాపింగ్ మాల్స్ - మీడియం > 25 | 5000/- |
| 20. ప్రైవేట్ హాస్టళ్ళు | 1000/- |
| 21. సినిమా థియేటర్స్ మరియు వినోద వేదికలు | 2500 / Screen |
| 22. కొన్ని రకాల వర్క్‌షాపులు, వస్త్ర దుకాణాలు, సా మిల్లులు, ఫర్నీచర్ వ్యాపారం మొదలైనవి | 200/- |
| 23. అన్నిరకాల కార్యాలయాల స్థాపన | 500/- |
| 24. సూపర్ మార్కెట్స్ / ఆటోమొబైల్ షోరూమ్స్ | 750/- |
| 25. విద్యాసంస్థలు మొదలైనవి - చిన్నవి (10 గదుల వరకు) | 500/- |
| 26. విద్యాసంస్థలు మొదలైనవి - మధ్యస్థం (11 నుండి 20 గదులు) | 750/- |
| 27. విద్యాసంస్థలు మొదలైనవి - పెద్దవి (20 గదులకు పైన) | 3000/- |
| 28. క్లినిక్, డిస్పెన్సరీ, ప్రయోగశాలలు (20 పడకల వరకు) | 1500/- |
| 29. క్లినిక్, డిస్పెన్సరీ, ప్రయోగశాలలు (21 నుండి 40 పడకలు) | 2500/- |
| 30. క్లినిక్, డిస్పెన్సరీ, ప్రయోగశాలలు (40 పడకలు పైన) | 10,000/- |
| 31. [illegible] | 750/- |

**చెత్త పై చార్జీల కోసం వత్తిడి ఆపాలని కోరిన వార్వా నివాస్**

అమ్మా!                                                                                     Date: 23.07.2021

చెత్త పై యూజర్ ఛార్జీలు చెల్లించక పోతే రేషన్ కార్డులు ఆపేస్తామని, తద్వారా రావాల్సిన బియ్యం తదితర సరుకులు ఆపు చేస్తామని, రావలసిన పింఛన్లు ఆపు చేస్తామని బెదిరిస్తున్నారు. ఒప్పకుని ఎంతో కొంత అడ్వాన్స్ గా చెల్లించాలని, చెల్లించక పోతే చెత్త ఇంటి ముందే పడేస్తామని బెదిరిస్తున్నారు. ఇది చాలా అమానుషం.

చెత్త, మురుగు నీరు, తాగునీరు, రోడ్ల నిర్వహణ తదితర సదుపాయాలు అందజేయ వలసిన బాధ్యత GVMCది. ఆస్తి పన్ను లో వాటి ఛార్జీలు ఇమిడి ఉన్నాయి. కాబట్టి, చెత్త పై ఛార్జీలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది ప్రజలు అభ్యంతరాలు రాతపూర్వకంగా తెలియ జేశారు. ఈ అభ్యంతరాల పై GVMC కౌన్సిల్ లో పెట్టక ముందే ఈ విధంగా ప్రజలపై వత్తిడి చెయ్యడం, బెదిరింపు చర్యలకు పాల్పడ్డాన్ని వార్వా నివాస్ సంఘాలు ఖండిస్తున్నాం.

బెదిరింపు చర్యలు మానుకుని, ప్రజల డిమాండ్ ని పరిశీలించాలని, చెత్త పై ఛార్జీలు రద్దు చెయ్యాలని ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.




Dharna at GVMC against notification on garbage collection charges 07.07.2021







**At GVMC** **In Gajuwaka**



**At Gnanapuram**

**At Sivajipalem**




**At Madhurawada**



## At Gajuwaka

## At Venkojipalem





## At Sivajipalem

**VARWA**

అధ్యక్షులు N ప్రకాశ రావు, 9440662915, ప్రధాన కార్యదర్శి BB గణేష్, 9440133400, గౌరవాధ్యక్షులు ChLN శాస్త్రి, ఉపాధ్యక్షులు G విజయ్ కుమార్, కామేశ్వర రావు, జాయింట్ సెక్రెటరీ లు GV రమణ, T కామేశ్వర రావు, కోశాధికా ర్లు Y క్రిష్ణ మోహన్ & NV రమణా రెడ్డి

## NIVAS

అధ్యక్షులు సి హెచ్ నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి పి నారాయణ మూర్తి, 9491789269, కోశాధికారి ఆర్ గణేష్ కుమార్.

-------------------------------------------------------

B 25, Jeevan Soudha Apartments, MMTC Colony, HB Colony PO, Visakhapatnam, AP State - 530022.